క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హన్మకొండ : హనుమకొండలోని పలు ప్రాంతాల్లో నేడు (బుధవారం)విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. రెవెన్యూ కాలనీ, ప్రగతినగర్, నాగేంద్రనగర్, ప్రకాష్‌రెడ్డి పేట, దర్గా, ఫాతిమానగర్, బ్యాంక్ కాలనీ, ప్రశాంత్‌నగర్, టీచర్స్ కాలనీ, జూలైవాడ, చైతన్యపురి కాలనీ, రామకృష్ణ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

నియామకం

హన్మకొండ : భారత జాగృతి విద్యార్థి విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పబ్బోజు శ్రీకాంత్ చారిని నియమించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్, జిల్లా అధ్యక్షుడు మూల రాము గౌడ్ తెలిపారు. మంగళవారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పబ్బోజు శ్రీకాంత్ చారికి విజయ్‌భాస్కర్ నియామక పత్రం అందించారు. అదే విధంగా తెలంగాణ జాగృతి కాజీపేట కన్వీనర్‌గా నల్లా ఓంకార్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యువకులు జాగృతిలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

ఘనంగా వీర్ బాల్ దివస్

కాశిబుగ్గ : సిక్కుల పదో గురువైన గురుగోవింద్ సింగ్ చిన్న కుమారులు బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగల్ ధైర్య సాహసాలు, త్యాగాలను స్మరించుకుంటూ బీజేపీ నాయకులు కాశిబుగ్గ జంక్షన్‌లో వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ జంక్షన్ నుంచి ర్యాలీగా 26వ డివిజన్ గురుద్వారా వరకు వెళ్లి అక్కడ బాల వీరులకు నివాళులర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, సముద్రాల పరమేశ్వర్, హరిశంకర్, కనుకుంట్ల రంజిత్, శ్రీనివాస్ గుప్తా, గోవింద్ సింగ్, రఘునాథరెడ్డి, మురళీకృష్ణ, గడల కుమార్, సుమన్ ఖత్రి, సిద్ధోజు శ్రీనివాస్, బండి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విద్యారణ్యపురి : ప్రభుత్వం మానసిక దివ్యాంగులపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని విద్యాఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ల మహేందర్ అన్నారు. మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో దాతలు కుందావజ్జల కృష్ణమూర్తి సహకారంతో బహువైకల్యంతో బాధపడుతున్న పలువురికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా దాత కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

చెస్ క్రీడాకారిణికి సన్మానం

కరీమాబాద్ : గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన బోగోజు దేవిక సౌత్ జోన్ చెస్ పోటీలకు ఎంపిక కాగా మంగళవారం కార్పొరేటర్ గుండు చందన ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ చందన మాట్లాడారు. ఇంటర్ యూనివర్సిటీ సౌత్‌జోన్ స్థాయి పోటీలకు జిల్లా నుంచి ఎంపికవడం అభినందనీయమని అన్నారు.

'ప్రజల కోసం పోరాటం చేసేది సీపీఐ'

వరంగల్ : పేదల సమస్యలు, కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలను చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)దే అని పార్టీ వరంగల్ మండల కార్యదర్శి బుస్స రవీందర్ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని నిమ్మాయి చెరువు కాలనీలో జెండాను ఎగురవేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సభ్యులు వి.వెంకన్న, అంజద్, మహిళా సమాఖ్య కార్యదర్శి స్వప్న, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మార్కండేయ, అంబాల కుమార్, ఐత ప్రసాద్, నిమ్మాయి చెరువు నాయకులు కోడెపాక ఐలయ్య, భద్రయ్య, సామ్యూల్, మనోహర్, లక్ష్మి, భార్గవి, రేణుక, సరిత తదితరులు పాల్గొన్నారు.

సమాజ స్థాపనకు పోరాటం కొనసాగిద్దాం

ఖిలా వరంగల్ : సమ సమాజ స్థాపనకు పోరాటం కొనసాగిద్దామని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ)99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాషుమియా ఆధ్వర్యంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఐ ఆవిర్భావం నుంచి దేశ వ్యాప్తంగా భూ పోరాటాలు చేసి పేదలకు భూమి పంపిణీ చేసిందన్నారు. తెలంగాణలో నైజాం వెట్టి చాకిరి బానిసత్వానికి వ్యతిరేకంగా దొరల గడీల నుంచి 3వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచారని గుర్తు చేశారు. హనుమకొండ జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, యువత ఉపాధి అవకాశాలను కల్పించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన విద్య, వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గన్నారపు రమేష్, దండు లక్ష్మణ్, బద్రి, ల్యాదల్ల శరత్, ఎండి యాకూబ్, వెంకటాద్రి, శంకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'ప్రజాపాలన'ను విజయవంతం చేయాలి

- డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్
- శాయంపేటలో సమావేశానికి హాజరైన సర్పంచ్‌ల భర్తలు, కుమారుడు
- ఆత్మకూరులో ఎమ్మెల్యే రేవూరి సమీక్ష



ఆత్మకూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఎల్కతుర్తి: ఈనెల 28వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 6 వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలని డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లో నిర్వహించిన ఆయా శాఖల అధికారుల సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గ్రామ సభలకు ఒక రోజు ముందుగానే గ్రామాల్లో దండోరా వేయించి దరఖాస్తు ఫారాలు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక వసతులు సమకూర్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్, మైన్స్ ఏడీ నర్సిరెడ్డి, తహసీల్దార్లు వెంకటభాస్కర్, జగత్‌సింగ్, ఎంపీడీఓలు తూర్పాటి సునీత, భాస్కర్, ఎంపీపీలు జక్కుల అనీతరమేష్, మేకల స్వప్న, జెడ్పీటీసీ వంగ రవీందర్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, ఏఓలు రాజ్‌కుమార్, అబ్బల్‌పాషా, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతయుతంగా పనిచేసి మండలంలో ఈనెల 28వ తేదీన చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించగా తహసీల్దార్ సుభాషిణితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పెద్దకోడెపాక సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు అధికారులు సమాచారం ఇవ్వలేదని అన్నారు. సమాచారం లేకపోవడంతోనే కొద్ది మంది హాజరయ్యారని, పంచాయతీ కార్యదర్శులకు తప్ప ప్రజాప్రతినిధులకు సమాచారం లేదన్నారు. దీనిపై ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల సమయంలో కూడా పంచాయతీ కార్యదర్శులు రాత్రి వేళల్లో పోలింగ్ బూత్‌ల వద్ద ఉండకుండా ఇళ్లలోనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంపై నెగటివ్ ఇంప్రెషన్ ఉందని, పాజిటివ్‌లోకి తీసుకురావాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. కాగా ఆరెపల్లి, వసంతాపూర్ గ్రామాల సర్పంచ్‌లకు బదులు వారి భర్తలు, నర్సింహులపల్లి గ్రామ సర్పంచ్‌కి బదులుగా అతని కుమారుడు హాజరయ్యారు. వారు నేరుగా సభలో మాట్లాడడం పలు విమర్శలకు దారితీసింది. మండల అధికారులు గైర్హజరు అవడంతో సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : ఈనెల 28 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన నిరుపేదలు దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమీక్షాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, గత బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎదురు చూపులే మిగిలాయని, అర్హులైన నిరుపేదలను కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని వివక్ష చూపి ప్రభుత్వ పథకాల జాబితాలో ఎంపిక చేయలేదన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడాలన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తను తాను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులు సంయవనం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీపీఓ జగదీశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, కారోబార్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈనెల 28నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతిరోజు రెండు గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించి ఇళ్లు, రైతు భరోసా, చేయూత, విద్యుత్, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పథకాలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, కారోబార్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు అవగాహన కల్పిస్తూ దరఖాస్తు ఫారాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తడక రాణి, జెడ్పీటీసీ కల్యాణి, ఎంపీడీఓ గుండె బాబు, ఎంపీఓ విమల, ఏఓ లక్ష్మారెడ్డితో పాటు ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ : సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ జగదీశ్వర్



ఎల్కతుర్తి : భీమదేవరపల్లిలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్



శాయంపేట : మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్



శాయంపేట : సభలో మాట్లాడుతున్న వసంతాపూర్ సర్పంచ్ భర్త

కాలేజీ చైర్మన్‌ను శిక్షించాలి



మాట్లాడుతున్న గద్దం రఘు

కమలాపూర్: కళాశాల విద్యార్థినితో అనుచితంగా ప్రవర్తించిన భీమారంలోని శ్రీచైతన్య కళాశాల చైర్మన్‌ను కఠినంగా శిక్షించాలని పీపుల్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమొక్రటిక్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గద్దం రఘు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీ చైతన్య కళాశాల అనుమతులు రద్దు చేయడంతో పాటు ప్రిన్సిపాల్‌కు జీవిత ఖైదు విధించి ఆయన ఆస్తులను జప్తు చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక దాడులను అరికట్టడానికి కఠిన చట్టాలు అమలు పర్చాలన్నారు. అధికారులు, ప్రభుత్వం ఈ విషయంపై త్వరగా స్పందించాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆపార్టీ కార్యకర్తలు, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



ఫరీద్‌కు చెక్కు అందజేస్తున్న కడియం

ధర్మసాగర్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండలోని తన నివాసంలో మంగళవారం పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన షేక్ ఫరీద్‌కు లక్ష రూపాయలు, నారాయణగిరి గ్రామానికి చెందిన భీంరెడ్డి విజయ్‌కి రూ. 60 వేలు, దుస్స శ్రీకాంత్‌కు రూ. 60 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరుకాగా ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన చాంబర్ ప్రతినిధులు



పరకాల : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డిని కలిసిన ప్రతినిధులు

వరంగల్ : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మంగళవారం రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కే.ఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చాంబర్ మాజీ అధ్యక్షుడు పెంటయ్య, మాజీ ఉపాధ్యక్షుడు గోపాల్‌రావు, మాజీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు యం.చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి వేదప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లె సంపత్, కైలాస హరినాథ్, యస్.రాజేశ్వరరావు, జి.శ్రీనివాస్, వెల్ది చక్రధర్, కె.సంపత్, ఎన్.ఓంకారేశ్వర్, పి.మల్లారెడ్డి, కె.నాగభూషణం, జి.సత్యనారాయణ, కె.శ్రీధర్, జి.సుదర్శన్‌రెడ్డి, పి.హరిబాబు, బి.సత్యనారాయణ, పి.విశ్వప్రసాద్, యస్.మల్లేశం, వెల్ది సాంబయ్య, రోషన్, యం.అలీ, ఎ.రాజేందర్ పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేత

పరకాల: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం నిర్మాణంతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన ఆయన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడుపాలని కోరగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ముమ్మరంగా శివాలయ పనులు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని చారిత్రక, ఆధ్యాత్మిక పంచకూట మహాదేవ ఆలయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం కమిటీ సభ్యులు, వేద పండితులు శర్మ నేతృత్వంలో ఆలయ పనులను పరిశీలించారు. ప్రతిష్ఠాపన ఏర్పట్ల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డితో పాటు తోట రఘు, తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, కిషోర్, జైపాల్‌రెడ్డి, సంపత్, రవీందర్, సత్యనారాయణ, శివప్రసాద్, సాగర్, అర్చకులు రవీందర్‌శర్మ, శ్రావణ్‌శర్మ పాల్గొన్నారు.



శివాలయ పనులు పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

ఘనంగా దత్త జయంతి వేడుకలు

కమలాపూర్: మండలంలోని ఉప్పల్ షిర్డి సాయి బాబా ఆలయంలో మంగళవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒడితల ప్రణవ్ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు కొండ రమేష్‌గౌడ్, దేశిని ఐలయ్యగౌడ్, విష్ణుదాసు వంశీధర్‌రావు, పీఆర్ ఓదెలు, జనగాని శివకృష్ణగౌడ్, గ్రామస్తులు జక్కుల సదయ్య, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, నాయినేని రవీందర్‌రావు, తూర్పాటి ఉపేందర్, పూసాల గణేష్, నాగరాజు, వీరేందర్, రాజు, రాము, శ్రీనివాస్, శ్రీధర్, సదయ్య, అమర్, భక్తులు పాల్గొన్నారు.



అన్నం వడ్డిస్తున్న ఒడితల ప్రణవ్

ఎన్నికల హామీలు అమలు చేయాలి

వరంగల్ చౌరస్తా : ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను బేషరతుగా అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంసీపీఐ(యూ) వరంగల్ నగర కమిటీ సమావేశం అండర్ బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప్ మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని తక్షణమే అమలులోకి తీసుకురావాలని, ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో జాప్యం చేయకుండా, కుంటి సాకులతో సంక్షేమ పథకాలను అమలు చేయకుండా బేషరతుగా అర్హులందరికీ పథకాలు వర్తింపచేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా నగర కమిటీ సభ్యులు ఐతం నాగేష్, మాలి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ఏర్పాటు అభినందనీయం

వరంగల్ : పర్యావరణ పరిరక్షణకు దోహదపడే పక్షులు, జంతువులతో పాటు దేశంలోని విభిన్న సంస్కృతులను ప్రతిబింబించే వస్తువులను ఎగ్జిబిషన్(ఒకే వేదిక)లో ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం వరంగల్ ఇస్లామియా కళాశాల మైదానంలో అంతర్జాతీయ రోబోటిక్-లైవ్ ఎక్సాటిక్ బర్డ్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మేనేజర్లు అజీజ్, రాజేంద్రప్రసాద్, ఫిరోజ్, నాయకులు పాల్గొన్నారు.

హనుమకొండలో సీఐటీయూ జాతీయ మహాసభలు

హన్మకొండ : సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జాతీయ మహాసభలను హనుమకొండలో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్, కోశాధికారి టి.ఉప్పలయ్య తెలిపారు. 2024 జనవరి 31, ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో బాలవికాసలో ఈ సభలు జరుగుతాయని ప్రకటనలో వివరించారు.

నేడు శివపార్వతుల దర్శనం

ఖిలా వరంగల్ : శివముక్కోటి సందర్భంగా బుధవారం వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఉదయం 5గంటలకు ఉత్తర ద్వారం నుంచి శివపార్వతుల దర్శనానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు మంచాల కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి శివపార్వతులను దర్శించుకుని ముక్తిని పొందాలని ఆయన కోరారు.

స్థానికులకే ఎంపీ టికెట్ ఇవ్వాలి

నయీంనగర్ : బీజేపీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న స్థానిక సీనియర్ నాయకులకే వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇవ్వాలని వేరే స్థానం నుంచి వచ్చిన వారికి ఇవ్వొద్దని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.విజయరామారావు, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు చిటూరి అశోక్ కుమార్ కోరారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2014లో 2,80,000, 2015లో 1,80,000, 2019లో 80,000 బీజేపీకి ఓట్లు వచ్చాయని, స్థానికేతరులకు టికెట్ ఇవ్వడంతో ఇతర పార్టీలు గెలిచాయన్నారు. స్థానికులకే టికెట్ ఇచ్చి ఉంటే బీజేపీ అభ్యర్థి గెలిచేవాడన్నారు. ఇప్పటికైనా అధిష్టానం సరియైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. సమావేశంలో జన్ను మొగిలి, దుప్పటి భద్రయ్య, మార్టిన్ లూథర్, మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

లక్ష శ్రీరామనామ జపయజ్ఞం



హన్మకొండ / హన్మకొండ కల్చరల్ : శ్రీరామ జన్మ భూమి అయోధ్యలో తలపెట్టిన రామమందిర ప్రాణప్రతిష్ఠ విజయవంతం కావాలని, శక్తి చేకూరాలని ఆకాంక్షిస్తూ పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ బ్రాహ్మణవాడలోని బ్రాహ్మణభవన్‌లో 'లక్ష శ్రీరామనామ జప యజ్ఞం' నిర్వహించారు. పవిత్ర యజ్ఞ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగుల జాక్ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు తోట పవన్, సభ్యులు వెంకటరమణాచార్యులు, వర్దన్‌చార్యులు, గంగు మణికంఠశర్మ, మేఘశ్యాం, దత్తు, చందు, శ్రీను, ఠాగూర్ పాల్గొన్నారు.

వైభవంగా నమ్మాళ్వార్ పరమపదోత్సవం

ఐనవోలు: మండలంలోని కక్కిరాలపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అధ్యయన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నమ్మాళ్వార్ పరమపదోత్సవాన్ని అర్చకులు, భక్తుల సమక్షంలో మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి ఆచార్యులు మాట్లాడుతూ.. శ్రీవైష్ణవాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన విష్ణువు పన్నెండు మంది అత్యున్నత భక్తులుగా ఆళ్వార్లను పరిగణిస్తారన్నారు. నమ్మాళ్వార్ పన్నెండు మంది ఆళ్వార్లలో ఐదో వ్యక్తిగా పరిగణించడుతున్నట్లు చెప్పారు. వైష్ణవ సాంప్రదాయంలో గొప్ప ఆధ్యాత్మికవేత్తగా, అగ్రగామిగా ఉన్నాడని వివరించారు. నాళాయిర దివ్య ప్రబంధంలో 4000 చరణాలలో అతని రచనలు 1352 ఉన్నట్లు వివరించారు. ఆళ్వార్లు రచించిన శ్లోకాలను అధ్యయన ఉత్సవంలో స్వామి, అమ్మవార్లకు విజ్ఞాపన చేసినట్లు వివరించారు. చివరగా నమ్మాళ్వార్‌కు పరమపదం జరిగిన తీరును అనుకరణగా భక్తుల సమక్షంలో ఉత్సవంగా జరిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పబ్బతి సత్యనారాయణ-రాణి దంపతులు, తాడెం మోహన్, ఆచార్యులు వెంకటరత్నం పాల్గొన్నారు.



ఆలయంలో ఆళ్వార్లతో ప్రత్యేక పూజలు చేస్తున్న ఆచార్యులు, భక్తులు

ఐదుగురు ఎస్‌సీసీ సభ్యుల నియామకం



కట్కూరి అశోక్‌రెడ్డి



మాట్ల రమేష్



శోభన్‌బాబు



భూపతి ప్రవీణ్



మౌటం సంపత్

కమలాపూర్: మండలానికి చెందిన కట్కూరి అశోక్ రెడ్డి, మాట్ల రమేష్, తుమ్మ శోభన్‌బాబు, భూపతి ప్రవీణ్, మౌటం సంపత్‌ను కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ రీకాన్స్‌స్టిట్యూషన్ ఆఫ్ స్టేషన్ కాన్సులేటీవ్ కమిటీ (ఎస్‌సీసీ) సభ్యులుగా నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. తమను నియమించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, సహకరించిన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటల రాజేందర్, బీజేపీ హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, గంగాడి కృష్ణారెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందంగౌడ్, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ గౌతంరెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

స్థానికులకు చోటు లేదా..

మండలంలోని ఉప్పల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీలో స్థానికులకు చోటు కల్పించకపోవడం శోచనీయమని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకం శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం రద్దీగా ఉండే ఉప్పల్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో ఎన్నో ఏళ్లుగా స్థానికులు భాగస్వాములవుతూ వివిధ రైళ్లను ఇక్కడి రైల్వే స్టేషన్‌లో నిలిపేలా కృషి చేసి స్టేషన్ అభివృద్ధికి పాటు పడ్డారన్నారు. కానీ ఇప్పుడు రైల్వేశాఖ ఏర్పాటు చేసిన కమిటీలో స్థానికులకు కాకుండా ఇతరులకు చోటు కల్పించడాన్ని ఆయన వ్యతిరేకించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ తన అనుచరులకే చోటు కల్పించి అధికార దర్పాన్ని ప్రదర్శించారని, ఇప్పటికైనా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చొరవ తీసుకుని వెంటనే ఈ కమిటీని రద్దు చేసి నూతన కమిటీలో స్థానికులకు అవకాశం కల్పించాలని కోరారు. మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

గెలుపోటములు సహజం

హసన్‌పర్తి : క్రీడల్లో గెలుపోటములు సహజమని ఐపీఎస్ చైర్మన్ మొర్రి కుమార్ అన్నారు. పెంబర్తి క్రాస్‌లోని పాఠశాలల వార్షికోత్సవ క్రీడలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని గెలుపు కోసం ప్రయత్నించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు శ్రీకాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.